నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

బుధవారం 29 నవంబర్ 2023 | WEDNESDAY, NOVEMBER 29, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12




మామడ : కొరిటికల్ రోడ్‌షోలో మాట్లాడుతున్న నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



బాసరలో ప్రచారంలో ముథోల్ అభ్యర్థి విఠల్‌రెడ్డికి గొర్రె పిల్లను బహూకరిస్తున్న యాదవులు



కడెం: ప్రచారంలో మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్

# గులాబీ గెలుపు ధీమా

## ప్రచారంలో దూసుకెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థులు

- మూడు నెలలుగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ఓట్ల అభ్యర్థన
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రధాన అస్త్రాలుగా విస్తృత ప్రచారం
- టాప్ గేర్‌లో కారు.. చతికిల పడ్డ ప్రతిపక్షాలు..
- కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'లకు బ్రహ్మరథం
- మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రోడ్‌షోతో జోష్
- చివరి రోజు హోరెత్తిన ప్రధాన రహదారులు

**ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం**

మధ్య పేజీలో

**ఇంద్రకరణ్ రెడ్డి, విఠల్ రెడ్డి, జాన్సన్ నాయక్‌లకు అడుగడుగునా నీరాజనం..**

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించినప్పటి నుంచి జోరుగా క్యాంపెయిన్ చేశారు. మూడు నెలలకుపైగా ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రచారాస్త్రాలుగా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుంచి స్పీడ్ పెంచారు. గడప గడపకూ వెళ్లి ఓటర్లను కలుస్తూ కారు గుర్తుకు ఓటేసి గెలి పించాలని అభ్యర్థించారు. కారు టాప్‌గేర్‌లో దూసుకుపోగా.. ప్రధాన ప్రతిపక్ష పార్టీ లు చతికిల పడ్డాయి. సీఎం కేసీఆర్ నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రోడ్ షోలకు జనం పోటెత్తారు. కాగా.. ప్రచారం చివరి రోజైన మంగళవారం అభ్యర్థులు భారీ జనంతో ర్యాలీలు నిర్వహించడంతో రహదారులు కిక్కిరిసిపోయాయి. నిర్మల్‌లో ఇంద్రకరణ్ రెడ్డి, ముథోల్‌లో విఠల్ రెడ్డి, ఖానాపూర్‌లో జాన్సన్ నాయక్ ప్రచారానికి ప్రజలు అడుగడుగునా నీరాజనం పట్టారు. ప్రజల నుంచి భారీ స్పందన లభించించడంతో గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. *- నిర్మల్, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)*


